నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జూలై 28. 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇదే గ్రామానికి చెందిన భూనీటి బుచ్చమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు రూ 10 వేల ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ కోఆర్డినేటర్ జిన్నే వెంకటయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ వేముల కృష్ణయ్య, మైనార్టీల అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్, గ్రామ నాయకులు జోగు వాసు, మల్లేష్ ,మాసయ్య ,కథాని కృష్ణయ్య, కే శ్రీను ,నీరటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉర్సే షరీఫ్ వేడుకలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం రామయ్యబౌలీలో శుక్రవారం రాత్రి హజ్రత్ షేక్ రఫీయోద్దీన్ ఖాద్రీ,హజ్రత్ షేక్ అబ్దుల్ రహిమాన్ హుస్సేన్ ఖాద్రీ షర్ఫీ గంథోత్సవ ఉర్సు వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం దర్గా సమీపంలోని ఓఫంక్షన్ హాల్‌లో ధార్మిక సభ నిర్వహించారు. కర్నూలు చెందిన ప్రముఖ ధార్మికవేత్త హుస్సేన్ పీర్ హుస్సేని సందేశం ఇచ్చారు.ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుం దన్నారు. కార్యక్రమంలో మహ్మద్అబ్దుల్ మొయిజ్, అబ్దుల్ మొహిమిన్, ముతవల్లీ షేక్ సైఫోద్దీన్ ఖాద్రీ, బుర్హాన్ ఖాద్రీ , జహంగీర్ పాషా ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.


బ్యాడ్మింటన్ టోర్నీలో జిల్లాకు మూడోస్థానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వరంగల్ లో శనివారం ముగిసిన రాష్ట్రస్థాయి అండర్-17 బ్యాడ్మింటన్ టోర్నీలో జిల్లా క్రీడాకారులు మూడోస్థానాన్ని దక్కించుకున్నారు. టోర్నీలో మెరుగైన ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులు ఎస్ జే జోయెల్, సంతోష్ డబుల్స్ విభాగంలో ముడోస్థానంలో నిలిచారు. జిల్లా క్రీడాకారుల ప్రతిభపై మహబూబ్నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎండీబీఏ) అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్ గౌడ్, ఎల్. రవికుమార్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అలీ, సతీష్ జోసెఫ్ హర్షం వ్యక్తం చేశారు.

ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండలం జాతీయ రహదారి నుండి ఈరన్న పల్లె వరకు 11 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో గత రెండు సంవత్సరాల కింద జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంబి ంచారు.డబల్ బీటీ రోడ్డు వేశారు. కానీ ముద్దాయి చెరువు వద్ద ఫ్లై ఓవర్ వంతెన మరిచారని రెండుసార్లు నవ తెలంగాణలో వార్త ప్రచురించడంతో జిల్లా అధికారులు స్పందించి శుక్రవారం వంతెన ఫ్లైఓవర్ పనులను ప్రారంభించారు.రాకపోకలకు ఆటంకం కలగకుండా పనులు జరిపిస్తామని రోడ్ కాంట్రాక్టర్ ఒకరు తెలిపారు. వంతెన అనంతరం డబుల్ బీటీ రోడ్ రెండవసారి వేస్తామని తెలిపారు. ఫ్లైవుర్ వంతెన అలస్యమైంది వేరే దగ్గర పనులు ఉన్నందువలన మనం మరొకచోట పనులు అలస్యం అయినట్లు తెలిపారు.

నిలిచిన తపాలా. బ్యాగులు

- మూడు రోజులపాటు నిలిచిపోయిన లావాదేవీలు
- పెన్షన్ల పెన్షన్దారుల ఆవేదన

నవ తెలంగాణ- బాలానగర్



గతమూడు రోజుల నుండి పోస్టల్ లావాదేవీలు అన్‌లైన్‌లో సేవలు లేక పోవడంతో పోస్టల్ బ్యాగులు నిలిచి పోయా యి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భారత ప్రభుత్వ సంస్థ పోస్టల్ కార్యాల యంలో గత మూడు రోజుల నుండి అన్‌లైన్‌లో సేవలు నిలిచి పోవ టంతో గ్రామాలకు వెళ్లాల్సిన పోస్టల్ బ్యాగులు బాలానగర్ పోస్ట్ ఆఫీస్ లోనే నిలిచిపోవడంతో గ్రామాలకు చెందిన వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.టెలిగ్రామ్ లో ఏటీఎం కార్డులు పలు సేవలు గ్రామాలలో నిలిచిపోయాయి.పెన్షన్లు కూడా నిలిచి పోవడంతో పెన్షన్దారులు ఈనెల అనేక ఇబ్బందులు పడుతున్నారు.బాలానగర్ మండల కేంద్రంలో గల పోస్టల్ కార్యాలయంలో ఆన్లైన్ సేవలు లేకపోవడంతో నిలిచిపోయిన పోస్టల్ బ్యాగులు. పోస్టుమాస్టర్ బ్యాగులన్నీ నిలిచిపోయాయి . గ్రామాలకు వెళ్లాల్సిన పోస్టల్ బ్యాగులు బాలానగర్ పోస్ట్ ఆఫీస్ లోనే మూలకు పడి ఉన్నాయి.

అక్రమ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కుమార్ తెలిపారు. రూ. 15 కిలో చొప్పున కొనుగోలు చేసిన బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి రామ్మోహన్ స్థానిక పోలీసులతో కలసి పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 24 బస్తాలలో 10 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని స్థానిక రేషన్ దుకాణంలో అందించామని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగనూరుకు చెందిన చిన్న బుడ్డయ్య పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఆవులను తరలించవద్దు

నవతెలంగాణ - హన్వాడ

ఆవులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య తెలిపారు శనివారం మండల పరిధిలోని సల్లోని పల్లెలో కొంతమంది వ్యక్తులు ఆవులను కళేబార్లకు తరలిస్తుండగా ఐదు ఆవులను పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీనిపై వారు మాట్లాడుతూ ఆవులను కళేబార్లకు తరలించి గోవా దా చేస్తున్నారని అన్నారు అలాంటి వారిపై చర్యలు తీసుకున్నందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పట్టుకున్న గోవులను పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు.

ప్రత్యేక వరాల కోసం

ఎదురుచూపులు

సొంత జిల్లా నాగర్ కర్నూల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదటిసారి వస్తున్న సందర్భంగా జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లాలో ఎక్కడికి వెళ్లినా వరాల జల్లు కురిపిస్తున్న రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు ఎలాంటి హామీలు ఇస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెండు లక్షల రుణమాఫీ లో ఇప్పటికే లక్ష వరకు పూర్తి చేసినప్పటికీ అర్హులైన అనేకమంది రైతులకు ఖాతాలో డబ్బులు పడలేదు. రైతుబంధు పింఛన్ల వంటివి ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఈ రెండు రోజుల క్రితం రాష్ట్ర బడ్జెట్ ప్రకటన సందర్భంగా ఈ జిల్లాకు ప్రత్యేక పథకాలు ఏవి ప్రకటించకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొదటిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా ఎటువంటి పథకాలను ప్రకటిస్తారో నని రాజకీయ నాయకులు యువకులు రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

- సొంత గడ్డపై రేవంత్ రెడ్డి బహిరంగ సభ
- మాజీ కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ
- సొంతజిల్లాకు మొదటిసారి రాక
- హర్షం వ్యక్తం చేస్తున్నా జిల్లా వాసులు
- సీఎం రాకపట్ల ఎలాంటి అవాంతరాలు రాకుండా చూడాలి : బాదావత్ సంతోష్ కలెక్టర్ నాగర్ ర్నూల్ జిల్లా




నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కోట్ర దగ్గర మాజీ కేంద్రమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ చేయనున్నారు.ఈ సందర్భంగా జన సమీకరణకు భారీ ఏర్పాట్లు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు అనే విమర్శలు వస్తున్నాయి.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం మినహాయించి మిగతా 6 గ్యారంటీలలో 12 అమలు కావడం లేదు. ఉచిత గ్యాస్ విద్యుత్తు పింఛన్లు వ్యవసాయతరులకు సంవత్సరానికి 12000 ఒంటివి ఎక్కడ అమలు జరగడం లేదు. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు కావస్తోంది. అంతా సహాయం కింద రైతు భరోసా అందడం లేదు. రెండు లక్షల రుణమాఫీ సైతం పాక్షికం గానే చేరింది.ముఖ్యంగా లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేశామని చెబుతూనే అనేక కొర్రీలు పెడుతున్నారు. అండర్ వెరిఫికేషన్ పేరుతో వేలాది మంది రైతులకు లక్ష రూపాయల రుణం చేరలేదు. ఇక సర్వీస్ లో ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగులకు రుణమాఫీ నిలిపేశారు. రుణమాఫీ లో నిబంధనలు లేనివి అమలు చేస్తున్నారు. ఆధార్లో ఒక పేరు బ్యాంకు ఖాతాలో మరో పేరు ఉందనేవం చూపి నిలిపేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే 133 ఫిర్యాదులొచ్చాయి. వీరంతా రుణమాఫీ అర్హత ఉండి డబ్బులు నిలిపివేయబడ్డవారు. ఏవోలు డిఏఓలు ఏడీఎ దగ్గర. ఇంకా అనేక ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఈ సమస్యలపై ఒక వివరణ వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతానికి నిధులతో పాటు పనులు జరగాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే జరిగిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులు నిలిపేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాకతో పాలమూరు రంగారెడ్డి తిరుపతిలో పథకం పనులపై ఒక నిర్ణయం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆయకట్టు రైతులు జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అను కూలమైన వాతావరణం ఉంది. ముఖ్యంగా కాగితం కాటన్ ఆయిల్ బీడీ చేనేత వంటి పరిశ్రమలకు ముడి సరుకులతో పాటు భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి పరిశ్రమలపై దృష్టి సారిస్తారని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సొంత గడ్డపై ఆనందోత్సవాలు

జర్నలిస్టుగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంలో దిట్టగా



ఉండి జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ఎంపీగా పీసీసీ అధ్యక్షునిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డి పల్లె గ్రామ నివాసి.ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాకు రాక పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రతిసారి సొంత గ్రామం కొండారెడ్డిపల్లికి కేవలం దసరా పండుగ సందర్భంగా వచ్చేవారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి హెూదాలో సొంత గడ్డపైకి రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువజనులు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం కల్వకుర్తి రావడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా సొంత గ్రామం కొండారెడ్డిపల్లి నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంటి నుండి తరలి వచ్చే అవకాశం ఉంది.

- ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన
- జంక్షన్లో సుందరీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలి
- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 28న కల్వకుర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి, నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణలతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన సభాస్థలిని, కుట్ర గేటు వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ఎవరికి విధులు వారు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సభా ప్రాంగణం వద్దకు జనం వచ్చేందుకు వీలుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ స్టేజీ వద్దకు వచ్చే మార్గాన్ని వారు పరిశీలించారు. కొట్ర గేట్ జంక్షన్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో హైదరాబాద్, శ్రీశైలం రహదారి జంక్షన్లో సుందరీకరణ పనులతో పాటు వివిధ రకాల మొక్కలను ఏర్పాటు చేయాలని హెచ్ఎండిఏ అధికారులను ఆదేశించారు. విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రితో పాటు ప్రముఖులు వివిధ రకాల మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలన్నారు.ఇలాంటి సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనలు ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంకట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, డీఎస్పీ వెంకటేశ్వర్లు, హెచ్ఎండిఏ సుందరీకరణ మేనేజర్ రాణి రుద్రమ, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

జాతీయ హోదా కోసం అఖిలపక్ష ఉద్యమం

- బీజేపీ ఎంపీలు మోడీని నిలదీయాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాల్లో ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కోసం అఖిలపక్షాల రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమం చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఉమ్మడి సిపిఐ కార్యకర్తల శిక్షణ తరగతులకు హాజరైన ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడారు.పాలమూరు ఉమ్మడి జిల్లాలో సగభాగాన్ని తాగునీరు సాగునీరు కోసం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు గత ప్రభుత్వం నుండి నిధులు కేటాయించక నత్త నడకన సాగుతుందని తెలిపారు..ఈ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వడానికి అన్ని అవకాశాలు ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో కూడా రాష్ట్రానికి తీవ్రంగా అన్యాయం చేసిందని ఆరోపి ంచారు. ఈ రాష్ట్రం నుండి అత్యధికంగా ఎంపికైన బీజేపీ ఎంపీలు భారత ప్రధానమంత్రి మోడీని చట్టసభలలో నిలదీయాలని వారు సూచిం చారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇంకా అధికారంలో ఉన్న బ్రహ్మలో ఉండడం దారుణమని వారు అన్నారు. ఇప్పటికైనా అహం కారం వీడి ప్రజల అంశాలపై పోరాటాలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను తక్షణమే అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ జిల్లాకు చెందిన వ్యక్తిగా రాష్ట్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కోసం అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం సమావేశం నిర్వహి ంచి దేశ రాజధాని జంతర్ మంతర్ దగ్గర ఉద్యమం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలనరసింహ, జిల్లా కార్యదర్శి బాలా కిషన్ కార్యదర్శి వర్గ సభ్యులు పి సురేష్, రాము ,గద్వాల జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ లో రైతులకు ఏది భరోసా

- ఆలస్యంగా వర్షాకాలం.
- పెట్టుబడి పెట్టిన.. అప్పులపాలు
- అక్కడ గలగల ఇక్కడ వెలవెల
- నేటికి నిండని చెరువులు కుంటలు

నవ తెలంగాణ - బాలానగర్.



ఈ సంవత్సరంఖరీఫ్ సీజన్లో రైతులు వర్ష ఆధారానికి రైతులు పంటలను పంటలను సాగు చేశారు. ఆలస్యంగా వర్షాకాలం ఈ సంవత్సరం రావటంతో రైతన్నలు అప్పులు చేసి పంటలను సాగు చేశారు. ఆలస్యంగా వర్షాలు రావటంతో చిటపట చినుకులకే సాగుచేసిన రైతన్నలు కలుపు. మొలుపు ఒకేసారి రావటంతో రైతులు కలుపు తీయని పరిస్థితిలో ఉండిపోయారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురుస్తాయని పంచాంగ శ్రవణంలో పెద్దలు చెప్పటంతో జులై మొదటి వారంలో చిటపట చినుకులు రావడంతో రైతులు పంటలను సాగు చేశారు. కలుపు. ములుపు ఒకేసారి రావటంతో దిక్కుతోచని స్థితిలో కూలీలు దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అక్కడ గలగల ఇక్కడ వెలవెల.

తుమ్మురు వర్షానికి నేటికీ నిండని చెరువులు కుంటలు. పారని వాగులు. బాలానగర్ ఉమ్మడి మండలంలో ఐదు నోటిఫైడ్ చెరువులు. 96 చిన్న తరహా కుంటలు ఉన్నప్పటికీ బాలానగర్. రాజాపూర్ రెండు వాగులలో ఇప్పటికీ చుక్క నీరు రాకపోవడంతో ఆయా కట్టకింద సాగు చేస్తున్న రైతులు ఇప్పటికీ వరి నార్లు పోయలేదు. ఒక్క చెరువులో కూడా చుక్క నీరు రాకపోవడంతో మూగజీవాల సైతం నీరు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు వర్షం పడుతుంది చిటపట చినుకులకే పరిమితమైన వర్షాకాలం చెరువులకు కుంటలకు చుక్క నీరు రాలేదు. వాగులు పారడం లేదు. చెక్ డ్యాములు నిండలేదు

ప్రభుత్వానికి.. పంచాయితీ సవాల్

- పంచాయితీలో పైసల్ లేవు
- పాలకవర్గం లేక ఆగిన గ్రాండ్స్
- మాజీలు చేసిన పనులకు లక్షలలో బకాయిలు
- సెప్టెంబర్, అక్టోబర్ లో లోకల్ ఎన్నికలు. ?

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలో 441 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. గత ప్రభుత్వం తాండాలను గుడాలను కూడా గ్రామ పంచాయతీలుగా చేసింది. దీంతో జిల్లాలో 500 జనాభా పంచాయితీ నుండి 5000 జనాభా కలిగిన మేజర్ గ్రామ పంచాయతీల వరకు నిధుల కొరత తో రోజు జరగవలసిన పనులకు ఆటంకం ఏర్పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి గ్రామ స్థాయిలో పట్టు లేదని ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఫిబ్రవరి నెల నుండి గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. గ్రామాలలో ప్రతినెల చేయాల్సిన పనులకు 6 నెలలుగా పంచాయతీలకు నిధులు రాలేదు. నెలనెలా వడ్డీలకు అప్పులు తెచ్చి పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చేస్తున్నారు. పీఎస్‌లకు వేల రూపాయలు సొంతంగా పెట్టామని ఎంపీడీ వోలకు వినతి పత్రాలు ఇచ్చి మొర పెట్టుకుంటున్నారు.ఇప్పటికే ఒక్కో చిన్న జీపీకి రూ. 60 వేలపైనే ఖర్చు పెద్ద జీపీలకు రూ.లక్షల్లోనే ఖర్చు చేసిన కార్యదర్శులు గ్రామాలకు చుట్టం చూపులా వచ్చి వెళ్తున్న ప్రత్యేకాధికారులు ఆర్థిక భారమంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడు తుంది.. గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను తీర్చాలాంటే జీపీల్లో రూపాయి బిళ్ళ లేదు. 5 నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు లేవు.

పంచాయతీల్లో పడకేసిన పాలన....

కేసీఆర్ ప్రభుత్వం ప్రతి జీపీకి పంచాయతీ కార్యదర్శిని నియమించింది. గ్రామాలలో నిత్యం అభివృద్ధి పనుల కోసం నెలనెలా పల్లెప్రగతి ద్వారా ప్రత్యేక నిధులు విడుదల వస్తేనే రంగాల్లో అభివృద్ధి చెందాయి. గ్రామానికి వచ్చే ప్రత్యేక నిధులతో పాటు ఇతర అభివృద్ధి నిధులతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయి. మొక్కల పెంపకం, పారిశుధ్య నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణ పక్కాగా చేపట్టేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటుతున్నా గ్రామాలకు రూపాయి నిధులు విడుదల చేయలేదు. దీంతో పంచాయతీల్లో పాలన పడకేసింది. పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేతనాలు రావడం లేదు. 2023 ఏడాది నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన గ్రాండ్స్ ఆపేసింది అప్పటి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నుండి ప్రతి గ్రామానికి రెండు లేక మూడు నెలలకు ఒకసారి గ్రాండ్స్ విడుదల చేసేది. ఈ డబ్బుల నుండి పాలకవర్గం చేసిన తీర్మానాలను గ్రామాలలో అమలు జరుగుతాయి. జనవరిలోని సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. గడచిన 6 నెలలుగా కార్యదర్శులు ఖర్చు చేసి స్థానిక పనులు అరాకొరగా చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామ స్థాయిలో ఏ చిన్న మీటింగ్ జరిగినా పంచాయతీ కార్యదర్శులే జేబు నుంచి డబ్బులు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలోని చిన్న చిన్న అవసరాలు తీర్చాలంటే వారే సొంతంగా డబ్బులు సమకూర్చాలిస పరిస్థితి ఉంది. గ్రామాల్లో ప్రధానంగా ఇంటింటా చెత్త సేకరణకు ట్రాక్టర్‌ను గ్రామంలోకి పంపాలంటే దానికి డీజిల్ పోయించాల్సి ఉంటుంది. ఒక్క చిన్న గ్రామ పంచాయతీకి లెక్కకట్టినా నెలకు ఎంత లేదన్నా డీజిల్‌కు రూ. 20వేల పైనే ఖర్చు అవుతున్నది. చెత్త సేకరణకు ట్రాక్టర్‌ను పంపకపోతే గ్రామం అంతా కంపు కొడుతుంది. గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణ, బోర్ల రిపేరు, తాగునీటి పైప్‌ల రిపేరు, పైప్‌లైన్ లీకేజీ, వీధిదీపాల నిర్వహణ, తాగునీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం, ఇలా ఎన్నో పనులు గ్రామాల్లో చూసుకోవాల్సి వస్తున్నదని పంచాయతీ కార్యదర్శులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ఐదు నెలలుగా పంచాయతీ కార్యదర్శులు కొందరు తమ వేతనాల నుంచి, మరికొందరు వ్యాపారుల వద్ద వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు.ఒకవేళ డబ్బులు లేవు అని %%సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వం నుంచి, ఉన్నత స్థాయి అధికారుల నుంచి వేధింపులకు గురికావాల్సి వస్తున్నదని, తమను ఎక్కడ సస్పెన్షన్ చేస్తారేమోనని పంచాయతీ కార్యదర్శులు భయపడుతున్నారు. దీంతో సొంతంగా డబ్బులు ఖర్చుచేసి గ్రామాల్లో అవసరాలను తీర్చుతున్నారు. ఒక్కో చిన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇప్పటికే రూ. 60 నుంచి 80 వేలు సొంతగా ఖర్చు చేశాడు. మేజర్ గ్రామ పంచాయతీల్లో రూ.లక్షల్లోనే ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది. తమకు వచ్చిన జీతం గ్రామాలకు పెట్టుకుంటా పోతే తమ కుటుంబాలు పోషణ ఎలా గడిచేది ..? అని పంచాయతీ కార్యదర్శు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించాలని వారు కోరుతున్నారు.

మాజీలు చేసిన పనులు లక్షలలో బకాయి ?

గత టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచులు సొంత డబ్బులు ఖర్చు చేసి చేశారు. గత ప్రభుత్వం సర్పంచులను పూర్తిగా విస్మరించిందని, ఎంపీటీసీల వ్యవస్థను పూర్తిగా నిర్వర్యం చేసిందని , జడ్పీటీసీలకు పని లేకుండా చేసిందని అప్పటి నాయకులు అనేక వేదికలపై తమ ఆవేదన వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు అంచల ప్రజా పాలనను తప్పకుండా గౌరవించి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పినారు. అక్కడక్కడ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు, కూలీ పనులు చేసిన దృశ్యాలు ఇంకా మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయి.చిన్న గ్రామపంచాయతీ మొదలుకొని పెద్ద గ్రామపంచాయతీ వరకు మాజీ సర్పంచులు చేసిన పనులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు లక్షలలో ఉన్నాయి. ఇప్పటికీ ఆ నాయకులు ప్రభుత్వ కార్యాలలో చుట్టూ తిరుగుతున్నారు. ప్రజా ప్రభుత్వం పై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి మొదలుకొని కిందిస్థాయి నాయకుల వరకు చర్చ మొదలయింది.ముఖ్యమంత్రి రివ్యూ చేస్తూ బీసీ కమిషన్ నివేదిక ప్రకారం ఓటర్ లిస్ట్ తయారు చేయాలని అనుకున్న సమయం కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. అది కూడా సెప్టెంబర్ లేక అక్టోబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలు ప్రభుత్వ ఉన్నట్లు తెలుస్తుంది. మరింత అలస్యం అవుతే 16వ ఆర్థిక సంఘం నిధులు తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. నిధులు లేక గ్రామాల్లో మరింత సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నది. సాధ్యమైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాలల్లో ప్రజల పరిపాలన,.. అభివృద్ధి, సంక్షేమం నిమిత్తం... మూడు అంచెల్లో పాలన. గ్రామ పంచాయతి, ...మండల ప్రజాపరిషత్, ...జిల్లా ప్రజాపరిషత్‌ల పాలన సాగుతుంది. పాలకవర్గం కాలపరిమితి గత ఫిబ్రవరి నెలలో ముగిసింది. రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వానికి స్థానిక సంస్థలు అంటే ఎప్పుడు గౌరవం ఉండదు. క్రమం తప్పకుండా కాలపరిమితి ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించిన సందర్భం ఇప్పటివరకు జరగలేదు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 2 నెలలకే స్థానిక పాలకవర్గం రద్దయింది. వెంటనే నిర్వహించవలసిన ఎన్నికలను బీసీ రిజర్వేషన్లు సాకుగా చూపించి ప్రత్యేక అధికారుల పాలన కు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుండి రావలసిన నిధులు గ్రామపంచాయతీలకు రాక కార్యదర్శి పాలన హస్తవ్యవస్థంగా సాగుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 16వ ఆర్థిక సంఘం నివేదిక తయారు చేసే ఈ సమయంలో స్థానిక పాలకవర్గం లేకపోవడం అభివృద్ధికి పెద్దగా ఆటంకంగా మారింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి నాంది పలకాలని పలువురు కోరుతున్నారు.

...ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వదు... గ్రాండ్స్ లేవు...

గ్రామాలలో జనాభాను పట్టి ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గ్రాండ్స్ రూపంలో గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో పాలకవర్గం లేనందున గత ఆరు నెలలుగా నిధులు ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అయినా ప్రత్యేక నిధులు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. 15వ ఆర్థిక సంఘం కాల పరిమితి ముగింపు దశలో ఉన్నది. 16వ ఆర్థిక సంఘానికి కావలసిన కొత్త నివేదికల రూపొందించి ఇవ్వవలసిన సమయం ఇది. ఇంకా కొన్ని నెలలు ఇలా గడిస్తే సమయంలోపు నివేదిక ఇవ్వకపోయినా 16వ ఆర్థిక సంఘం నుంచి నిధులు రావడం కష్టమే అని పలువురు ఆర్థిక వేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పలువురు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం ఎస్సై వీ.నరేందర్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ మీ అకౌంట్‌కు సంబంధించి అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ని నమ్మవద్దని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ వివరాలను అడిగితే చెప్ప వద్దన్నారు. అలాగే వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఏపిక్ ఫైల్స్‌ని మన ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దని సూచిం చారు. కార్యక్రమంలో ఏఎస్సై రోషన్న, కానిస్టేబుల్స్ బాలరాజు, భీమయ్య, విద్యార్థులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి: డీఎల్‌పీవో

నవతెలంగాణ- పాన్‌గల్

గ్రామాల్లో పారిశుధ్యపనులపై దృష్టి సారించాలని డీఎల్‌పీవో రఘునాథ్‌రెడ్డి పంచాయ తీ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆయన పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రా మంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మదా తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న రఘునాథ్‌రెడ్డి

ఆర్పీలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆర్పీలు

నవతెలంగాణ-మదనాపురం

రిసోర్స్ పర్సన్లు (ఆర్పీ)లకు కనీసం వేతనం నెలకు రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేషినికి ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను తమవంతుగా ప్రజలకు తీసుకెళ్తున్న ఆర్పీలకు పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు, స్త్రీనిధి నుంచి రుణాలు ఇప్పించడంతో పాటు రుణాలను సకాలంలో చెల్లించే విధంగా కృషి చేస్తున్నారన్నారు. వీధి వ్యాపారులను గుర్తించి వారి అభివృద్ధి కోసం రుణాల మంజూరు చేయించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. హరితహారం, పట్టణ ప్రగతి, ఇంటింటికి మరుగు దొడ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అనాధ పిల్లల సర్వేల్లో పాల్గొంటున్న ఆర్పీలు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడానికి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో పాటు విధుల్లో సమయపాలన అంటూ లేకపోవడం వల్ల వారు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచి నెల నెలా చెల్లించాలని, ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఏర్పాటు చేసి, రూ.5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు జగదీశ్వర్‌రెడ్డి, సౌజన్య, పద్మ, సుజాత, సోనియా, లక్ష్మీ, లావణ్య, జలజ, స్వప్న, యాస్మిన్, కాతూన్, అంజున్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.రాఘవ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-అమరచింత

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.రాఘవ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ కమిటీ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు భోజనం చేసేందుకు స్థలం లేక చెట్ల కింద కూర్చొని తింటున్నారన్నారు. పాఠశాలకు మన ఊరు మనబడి కింద మంజూరైన వంటగది నిర్మాణం అసంపూర్తిగా ఉందన్నారు. తక్షణమే అసంపూర్తిగా ఉన్న వంట గదిని పూర్తి చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయ్, కార్తీక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- వ్య.కా.స.జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్

నవతెలంగాణ-అమరచింత

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ ధ్వజమెత్తారు. శనివారం అమరచింతలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తామని, భరోసా అందిస్తామని, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 150 రోజులు ఉపాధి హామీ ద్వారా పని కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి బడ్జెట్లో కేవలం రూ.8,424 కోట్లు కేటాయించారని ఈ బడ్జెట్ వల్ల రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఏ మాత్రం ఉపయోగపడవని ఆందోళన వ్యక్తం చేశారు. చేయూత పథకం ద్వారా అన్ని రకాల ఆసరా పింఛన్లు రెట్టింపు చేస్తామని ఆ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆర్.ఎస్.నాగరాజు, శేఖర్, హనుమంతు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని లోకేష్ కాంప్లెక్స్‌లోని నసీం ప్రథమ చికిత్సా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే వైద్య శిబిరాన్ని పురపాలక, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యుడు కే.ఎ. భాష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య శిబిరంలో కర్నూల్ సంజీవని ఆసుపత్రి వైద్యులు శ్రీనివాసులు దీర్ఘకాలిక నొప్పులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నొప్పులతో బాధపడేవారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలా సంఖ్య పెంచాలి

- వైద్యంపై నిర్లక్ష్యం చేయొద్దు
- కలెక్టర్ ఆదర్శ సురభి
- అమ్మ ఆదర్శపాఠశాల పనుల పరిశీలన,వేగవంతం చేయాలని ఆదేశం



ప్రభుత్వాసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-పాన్‌గల్

ప్రథమిక వైద్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ ఆదర్శ సురభి వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన పాన్‌గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొన్ని అక్కడే కాన్పు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాత్రి వేళ వైద్యులు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని అన్నారం తండా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పాఠశాల కమిటీ చైర్మన్‌కు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్రమోహన్, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, తాసీల్దార్, ఎంపీఓ , ఏవోలు తదితరులు ఉన్నారు.



అన్నారంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

యువతకు ఆదర్శం అబ్దుల్ కాలం

- ప్రజావేగ్గేయకారుడు రాజారాం ప్రకాష్
- టీజేఏసీ ఆధ్వర్యంలో ఘననివాళి



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం టీజేఏసీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్ర వేత్త, రాజకీయవేత్త, మాజీ రాష్ట్రపతి, పద్మభూషణ్ పద్మవిభూషణ్, భారతరత్న బిరుదులు సంపాదించిన ఏకైక వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండని యువతలో దివ్యాగ్ని రగిల్చిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొన్ని తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, జానపద గాయకుడు మల్లెపు నరసింహ, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియ, కౌన్సిలర్ భాషా నాయక్, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బిచు మాదిగ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి నాయకుడు సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్‌లో చేరిక

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చిన్నారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు 50 మంది రాగి వేణు ఆధ్వర్యంలో శనివారం చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ఎక్కువగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, నాయకులు కిరణ్ కుమార్, చిన్న రాములు, కోళ్ల వెంకటేష్, జనార్దన్, బాబా, దాసరాజుల భాస్కర్, గద్దం వినోద్, వెంక టేశ్వర్ రెడ్డి, అక్షయ్, పిట్టల శీను, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురౌతున్న రోడ్లు: అఖిలపక్ష ఐక్యవేదిక

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని రోడ్లు ఆక్రమణకు గురైతున్నాయని అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ అనంతరం అందగా ముస్తాబైన రోడ్లను షాపుల యజమానులు, ఆటోవాలాలు, వీధి వ్యాపారులు ఆక్రమించు కోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లను ఆక్రమిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. కొందరు ప్రజాప్రతినిధులు ఆక్రమణలకు వత్తాసు పలుకుతూ తమ జేబులు నింపు కుంటుంటే పాదచారులు ప్రమాదాలకు గుంవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇనేండ్లుగా ఇరుకుగా ఉన్న రోడ్లు విస్తారంగా మారాయని సంతోషించిన ప్రజలు రోడ్ల ఆక్రమణతో కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రోడ్ల ఆకమ్రణపై మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులకు ఫోన్ చేసినా పట్టించు కోవడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి పట్టణంలో పర్యటించి ఆక్రమణకు గురైన రోడ్లను పరిశీలించాలని కోరారు.

కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- మదనాపురం

ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ రీజియన్ సేల్స్ టీం సభ్యులు పృథ్విరాజ్, శ్రీనివాస్, శరత్,రాజ్ కుమార్, మసూద్ సూచించారు. మదనాపురం మండల కేంద్రంలోని ఎస్బీఐ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో పార్శిల్ సర్వీస్ కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ తక్కువ సమయంలో గమ్య స్థానాలకు పార్సెల్‌లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సేవలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లోని అన్ని జిల్లాల్లో అందుబాటులో ఉంటా యని సూచించారు. కార్గో,పార్శిల్ సేవలు దినదినాభివృద్ధి చెందు తుందన్నారు. సంస్థకు కండక్టర్లు, డ్రైవర్లే నిజమైన రథసారథులని వెల్లడించారు.కార్గో,పార్శిల్ సేవల్ని వినియోగిస్తున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులు పార్శిల్, కార్గో సేవల్ని మరింత ఆదరించి సంస్థ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని వారు కోరారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ - అమరచింత

ఎస్సీ వర్గీకరణ బిల్లును వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి విజయ్ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో ఆగస్టు 5న ఢిల్లీలో జరగనున్న ఆందోళన కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ మాదిగ హక్కులు, సమస్యల పరిష్కారానికి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె చంద్రన్, గోపాల్ , కురుమన్న, శ్రీకాంత్, కళ్యాణ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ గిరిధర్



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న ఎస్పీ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కలెక్టర్ ఆదర్శ సురభిని ఇటీవల ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్ప గుచ్ఛం అందజేసి జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతలు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయం వంటి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం, నేరాల నియంత్రించేందు కృషి చేయాలని కలెక్టర్ ఎస్పీకి సూచించారు.

రిటైర్డ్ ఏఎస్సైకి మాజీ ఎంపీ రావుల పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఖిల్లాఘణపురం మండలానికి చెందిన ఓ పత్రికా విలేఖరి తండ్రి రిటైర్డ్ ఏఎస్సై రాములు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నాంపల్లి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

బీసీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన నాయకులు



శ్రీకాంత్ గౌడ్‌తో మాట్లాడుతున్న మదనాపురం నాయకులు

నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అభినందించారు. మదనాపురం యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఖాజమైనుద్దీన్, నిరంజన్, కావలి అశోక్‌కుమార్, నవీన్, నసీర్, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



ప్రీతంను సన్మానిస్తున్న వనపర్తి నియోజకవర్గ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రీతంను శనివారం వనపర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హైదరాబాద్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు గంధం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, వీరపాగ కరుణాకర్, కొమ్ము పవన్‌కుమార్, జానంపేట భిక్షపతి, గిరి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ ప్రాంగణం పరిశీలన

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మూడో వార్డులోగల పోచమ్మ ఆలయ ప్రాంగణాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వచ్చే నెల బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించా లని, కాల్వలపై కల్వర్టుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఏఈని ఆదేశించారు.

ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి..

-అడిషనల్ కలెక్టర్ సీతారామారావు

కందనూలు :నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో డా.ఏపిజే అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా సీపీఆర్. అవగాహన దినోత్సవం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. సుధా కర్ లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు రెవెన్యూ) శ్రీ సీతా రామ రావ్ హాజరై సిపి ఆర్ యొక్క ప్రాముఖ్యత, మనిషి ప్రాణాలను కాపాడటం లో సి పి ఆర్ పాత్ర గురించి వివరించారు ప్రతి ఒక్కరూ సీపీ ఆర్. పై అవగాహన కలిగి ఉండాలనీ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ కార్యక్రమంలో ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట దాసు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. రవికుమార్ నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డా.కృష్ణమోహన్, డా. లక్ష్మణ్, రేణయ్య, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరు నెలలైనా అధికారులకు కనిపించదా?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

కందనూలు :పట్టణంలో 19 వార్డులో బోరు మోటర్ పాడై ఆరు నెలలు అవుతున్న మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అధికా రులకు కనిపించదాని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) బృందం 19 వార్డులో పర్యటించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి తీవ్రత ఉన్నదని వీధిలైట్ల సమస్యలు ఉన్నాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని సీసీ రోడ్లు లేవని అన్నారు. అధికారులు వార్డును పర్యటించే పరిస్థితి లేదన్నారు. అధికారులు కేవలం ఆఫీస్ కుర్చీలకు మాత్రమే పరిమితం అవుతున్నారని అన్నారు.ఈ పర్యటన బృందంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందికొండగీత,మండల కార్యదర్శి అశోక్,శ్రీనివాస్,నిరంజన్, శ్రీశైలం, మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మండల పంచాయితీ అధికారిగా నరసింహులు

నవతెలంగాణ - బిజినేపల్లి

మండల పంచాయతీ అధికారిగా నరసింహులు పదవి బాధ్యలు స్థానిక మండల అభివృద్ధి అధికారి చేత బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అధికారులకు ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కార మార్గాన్ని చూయిస్తానని ఆయన తెలిపారు.

29న ఉచిత కంటే చికిత్స శిబిరం.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈనెల 29వ తేదీ సోమవారం ఎల్వీ ప్రసాద్ ఉచిత కంటి ఆసుపత్రి ,తూడుకుర్తి వారి ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్ 9010185593 లో సంప్రదించవలెనని తెలిపారు.

ఐకాన్ పబ్లిక్ స్కూల్ లో బోనాల వేడుకలు..



వెల్దండ : మండల పరిధిలోని కొట్ర ఎక్స్ రోడ్డు లోని ఐకాన్ పబ్లిక్ స్కూల్ లో శనివారం బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనపు కుండలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

తాడూర్ : సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైనేజ్ ని క్లీన్ చేయండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టండి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండల కేంద్రంలో పరిశుద్ధ పనులు చేపించాలని వర్షాల కారణంగా అంటూ వ్యాధులు టైఫాయిడ్ మలేరియా డెంగు వివిధ రోగాలతో ప్రజలకు వ్యాపించకుండా ప్రమాదం ఉందని వెంటనే మోరీలు షాప్ చేయాలని కేవీపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, రాములు, సురేష్, కృష్ణ చంద్రయ్య పాల్గొన్నారు

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి: ఏఈఓ

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోని రైతు వేదికలో శనివారం మండల వ్యవసాయ అధికారిని నర్మద రైతుబీమాపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు రైతులు రైతు బీమా కు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకం లో పేరు ఉన్న రైతులు, రైతుబీమాకు అప్లై చేసుకొని ఉండి ఏదైనా కారణం చేత మరణం చెందుతే, ఆ రైతుకు ప్రభుత్వము (రూ.5,00,000/-) ఐదు లక్షల రూపాయలు బీమా సహాయం అందజేస్తుందని తెలిపారు.ఈ నెల జూలై 30 వ తారీకు వరకు స్వీకరిస్తామని మండల వ్యవసాయ అధికారిని నర్మద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామాల్లో జరిగే నేరాలు, దొంగతనాలు, అసంఘటిత కార్యకలాపాలు చోటు చేసుకోకుండా నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తాయని ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ దండోద్కర్ అనితనాగోజీ అన్నారు.శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు గ్రామ పంచాయతీ దగ్గర 10రోజుల క్రితం సమావేశం ఏర్పాటు చేశారు.నా వంతు సాయంగా 20వేలు విరాళంగా అందజేశారు.దీంతో సానుకూలంగాస్పందించిన గ్రామ పెద్దలు దత్తాత్రేయ శర్మ 25వేలు, మన్సూర్ 5వేలు, చింతల మధుసూదన్ రెడ్డి 5వేలు, చుక్కపురం అంజయ్యగౌడ్, మ్యాకల శ్రీను లు కలిసి 5వేలు సీసీ కెమెరాల ఏర్పాటుకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, వహీదోద్దీన్, మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా భగవంతు వర్ధంతి

కోడేరు : మండల పరిధిలోని సింగయపల్లి గ్రామానికి చెందిన భగవంతు ఐదవ వర్ధంతిని సీపీఐ(ఎం) నాయకులు ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవీపీఎస్ ఉద్యమ నాయకులు కమ్యూనిస్ట్ వీరుడు నేటి యువత కు ఆదర్శ ప్రాయుడు ఉద్యమ ధ్రువ తార పూర్ణకంటి భగవంతని కొనియాడారు.5వ వర్ధంతి సందర్భంగా శనివారం భగవంతు స్తూపం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఈశ్వర్, రమేష్, కె.భగవంతు కేవీపీఎస్ నాయకులు పి రాములు, సింగోటి,ఆనంద్,చిట్టిబాబు,సురేష్,ప్రవీణ్,సూరయ్య,బాలస్వామి పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

పెంట్లవెల్లి : మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో శనివారం నాడు వ్యవసాయ అధికారులు గ్రామంలోని పలువురి రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించారు. పంట పొలాలలో ఏ పంటలను పండిస్తే అధిక దిగుబడి పొందవచ్చు అని రైతులు లాభాల వైపు ఎలా అడుగులు వేయాలో ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ గోవిందులు, ధనంజయ్, కొట్టం కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా జంగయ్య యాదవ్..

వెల్దండ : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఈదమ్మ బండ తండా కు చెందిన కోర్ర ముత్యాలి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జక్కుల జంగయ్య యాదవ్ అందుబాటులో లేని కారణంగా జంగయ్య యాదవ్ యువసేన నాయకులు నరేష్ యాదవ్, మల్లేష్, జంగయ్య లు కోర్ర ముత్యాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి మాజీ సర్పంచ్ లాలు నాయక్, మణిపాల్, శివ నాయక్, తదితరులు ఉన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి-ఆర్‌డిఓ

పెంట్లవెల్లి : నది పరివాహక ప్రాంతాల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఓ నాగరాజు అన్నారు. పెంటవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని కృష్ణ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత పది రోజుల నుండి కృష్ణా నది వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతూ వస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని మత్స్యకారులు నదిలోకి వెళ్లకూడదని ఆయన అన్నారు.కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల తహసీల్దార్ సి ప్రభాకర్ గిర్ధవరి శివన్న గౌడ్ మరియు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

3

ఆదివారం | జూలై 28, 2024 | www.navatelangana.com

డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు కోరారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరిశరాములు తో కలిసి ఆయన విద్యానగర్ కాలనీలోని బొమ్ము అంజనేయులు ఇంటి వెనుక భాగంలో శనివారం పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 50 కుటుంబాలకు చెందిన ప్రజల డ్రైనేజీ నీరు వెళ్లడానికి ఎలాంటి మార్గం లేకపోవడం వల్ల ఒకే చోట నిల్వ ఉండి ప్రజలు అంటూ వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజల వద్ద పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ -కల్వకుర్తి



సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ పట్టణంలో జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడ కూడా చిన్న పొరపాటు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విగ్రహావిష్కరణ, బహిరంగ సభ వద్ద విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పర్యటన సందర్భంగా ఏ అధికారికి ఏ బాధ్యత అప్పగించారో ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం స్టేడియం గ్రౌండ్ లో హెలిప్యాడ్ స్థలాన్ని ఆయన పరిశీలించారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయండి..

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్

నవతెలంగాణ-ఊరుకొండ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లా లోని కల్వకుర్తి డివిజన్ కేంద్రానికి మొట మొదటి సారిగా విచ్చేస్తున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు, మండల నాయ కులు, గ్రామ నాయకులు, కార్య కర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి సీఎం పర్యటనను జయప్రదం చేయా లని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్పులావత్ రమేష్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ఆదివారం ఎనుముల రేవంత్ రెడ్డి కల్వకుర్తి పట్టణంలోని కొట్ర బస్టాండ్ ఆవరణలో మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రారంభం, కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కలో జరగనున్న బహిరంగ సభ కార్యక్రమాలకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని కోరారు.

నేడు ఆవిష్కరించనున్న జైపాల్ రెడ్డి విగ్రహం..

- విగ్రహ నిర్మాణ పనుల్లో నాయకుల బిజీబిజీ..
- సీఎం కార్యక్రమా నేపథ్యంలో అధికారుల హడావిడి..
- పరిశీలించిన ఐ జి సత్యనారాయణ , డి ఐ పి చౌహాన్, ఎమ్మెల్యే..

నవతెలంగాణ- వెల్దండ



ఉత్తమ పార్లమెంట్ ఏరియన్ అవార్డు గ్రహీత , మాజి కేంద్రం మంత్రి సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని వెల్దండ మండల పరిధిలోని కొట్ర ఎక్స్ రోడ్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు, స్థానిక కాంగ్రెస్ నాయకులు విగ్రహ ఆవిష్కరణ పనులలో బిజీబిజీగా నిమగ్నమయ్యారు. సీఎం కార్యక్రమం నేపథ్యంలో అధికారుల హడావిడిగా ఏర్పాట్ల పనులు చేస్తున్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఐజి సత్యనారాయణ , డిఐజి చౌహన్ , నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ లు విగ్ర ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆవిష్కరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట పోలీస్ బంధువస్తు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి కావడంతో హైదరాబాద్ శ్రీశైలం వైట్ నుండి వచ్చే వాహనాలను కొట్ర ఎక్స్ రోడ్ సమీపంలోని నిర్మాణ దశలో ఉన్న సమస్యల నంద్యాల జాతీయ సోమశిల నంద్యాల జాతీయ రహదారి వెంబడి మళ్లించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారి మండలానికి రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహానికి అవధులు లేకుండా పోయాయి. ఇక్కడ చూసిన వారి కటౌట్లు ఫ్లెక్సీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం ఎందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు.

రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి..

వెల్దండ : రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి బీ జె పీ తాలూకా ఇంచార్జ్ యన్నం శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, కొట్ర బాలస్వామి, బీజేపీ రాష్ట్ర నాయకులు మంగ్య నాయక్, పీఏసిఎస్ మాజి చైర్మన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉరేసుకుని ఇద్దరు మృతి

తెలకపల్లి : వివాహేతర సంబంధంతో ఉరి వేసుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మేడకు పరుశురాములు(36) అదే గ్రామానికి చెందిన మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసి కుటుంబ కలహాలతో పరశురాములు భార్య పుట్టింటికి వెళ్లి మరల రాకపోవడంతో మనస్థాపానికి గురైన పరశురాములు శుక్రవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన దండు అమృత(41) ను కల్వకుర్తి మండలం రఘుపతి పేటకు చెందిన వ్యక్తితో వివాహం చేయగా అతని నుండి విడాకులు తీసుకున్న అమృత గౌరారం గ్రామంలోని తన తల్లి వద్దనే కొంతకాలంగా ఉంటున్నది. అమృతకు గ్రామానికి చెందిన మృతుడు పరుశరాములతో వివాహేతర సంబంధం కలిగి ఉండడంతో పరశురాములు కుటుంబంలో కలహాలతో శుక్రవారం రాత్రి పరుశరాములు ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసి అమృత శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. ఇరు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పూర్తి చేయాలి



తెలకపల్లి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ సమయపాలన పాటించాలని అన్నారు. అలాగే తెలంగాణ విద్యా శాఖ ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ యాప్ నందు ప్రతిరోజు ఉదయం విద్యార్థుల యొక్క హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి చంద్రుడు, మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సుఖజీవన్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బుర్ర జ్ఞానేశ్వర్ కు సన్మానం..

వెల్దండ : రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మేన్ బుర్ర జ్ఞానేశ్వర్ ను నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నూకం వెంకటయ్య శనివారం కలిశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ శాలువాతో సన్మానించారు. ముదిరాజ్ సంఘం అభివృది కోసం కృషి చేయాలన్నారు.



జిల్లా సమగ్ర అభివృద్ధికి సీఎం కృషి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని తన పుట్టిన గడ్డకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. రేపు ముఖ్యమంత్రి కల్వకుర్తి పర్యటిస్తున్న సందర్భంగా శనివారం ఆ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్య వైద్య రంగాలలో వెనకబడి ఉన్నదన్నారు. గత ప్రభుత్వం ఇస్తానన్న ఇంజనీరింగ్ కాలేజ్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. జిల్లా ఆస్పత్రిలో గుండె క్యాన్సర్ వ్యాధులకు శస్త్ర చికిత్సలు లేవని వాటికోసం చర్యలు తీసుకోవాలని కోరారు అచ్చంపేటలో పేపర్ పరిశ్రమను కొల్లాపూర్ లో సున్నపు పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు జిల్లా కేంద్రంలో పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా రైతాంగానికి ప్రాణదాత అయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి అచ్చంపేట కల్వకుర్తి లాంటి ప్రాంతాలకు వెంటనే సాగునీరు అందించేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో పీజీ కళాశాల వసతి గృహాలతో కలిపి ఏర్పాటు చేయాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెంచు గిరిజనుల అభివృద్ధికై ప్రత్యేక కృషి చేయాలని ఐటిడిఏకు ఐఏఎస్ అధికారిని పిఓగా నియ మించాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. నల్లమల ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలని జింకుంట లెదర్ పార్క్ ను అభివృద్ధి చేయాలని కోరారు రేపటి సభలో వీటిపై ముఖ్యమంత్రి స్పందించాలని కోరారు. విడుదల చేసిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యుల అశోక్ ,నాయకులు కాశన్న, రామయ్య ,సురేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని పోరాటం

- విచారణ చేయిస్తాం: మున్సిపల్ చైర్మన్ హామీ

నవతెలంగాణ - అచ్చంపేట



పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌లు అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని పేదలు శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థం సైదులు మాట్లాడారు. డబల్ బెడ్ రూమ్ లు పేదలకు పంపిణీ చేయడంలో అధికారులు పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కలెక్టర్ సమక్షంలో పంపిణీ చేసినప్పటికీ అవకతవకలు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి లబ్దిదారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. మరుగుదొడ్డు టాయిలెట్లు అసంపూర్తిగా నిర్మించి వదిలేసారని దీంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధాన రహదారి నుండి డబల్ బెడ్ రూమ్ ల వరకు సీసీ రోడ్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులకు ఇచ్చారు.విచారణ చేసి పేదలకు న్యాయంజరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ కు 15 రోజుల్లో పంపిణీ చేయ కపోతే పేదలను ఐక్యం చేసి ఆర్డిఓ కార్యాల యాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

ప్రజా సమస్యల పరిష్కరించాలి : సీపీఐ(ఎం)





నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల నార్లాపూర్ గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అధ్యయనం చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ, గ్రామ కార్యదర్శి ఎస్. కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేయాలన్నారు.డ్రైనేజీ వ్యవస్థ నిర్మించా లన్నారు. లవణి పట్టా భూములకు ఆన్లైన్లోపట్టా మార్పిడి చేయాలి, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి సలీం, బాలపీరు, శంకర్ సత్యనారాయణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బలుమూరులో శనివారం గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను గుర్తిస్తూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి వార్డులో ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని సర్వే ద్వారా గుర్తించామన్నారు. మండల కేంద్రంలోని మూడో వార్డులో నీరు పేరుకపోయి గుంతలలో నిల్వ ఉన్న నీరుతో ఈగలు దోమలు పెరుగుతున్నాయని దుర్గంధపు వాసన వస్తున్నదని తెలిపారు.ఆరవ వార్డులో వేసిన సీసీ రోడ్లపై క్యూరింగ్ కోసం కట్టలు కట్టి మట్టిని తొలగించక పోవడంతో రోడ్డు పూర్తిగ బురద మయమై నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ మండల నాయకులు ఎండి లాల్ మహమ్మద్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు బాబర్, మధు, భారీమామ్, తదితరులు ఉన్నారు.

హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి :ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్





అచ్చంపేట : పట్టణములోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో సమస్యలు అధికంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యల పైన ఎస్ఎఫ్ఐ బృందం సర్వే చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం పట్టణంలోని గిరిజన బాలుర హాస్టల్లో ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సభ్యులు మల్లికార్జున్ , హరిలాల్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ నాయకులు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో పరిశీలించినట్లు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్ తెలిపారు.కార్యక్రమంలో చింత బాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్



నవతెలంగాణ - నారాయణపేట

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులు నెలకొల్పడం జరిగిందని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిటల్ అన్నారు. శనివారం గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది హాజరు, మందుల రిజిస్టర్ పరిశీలించారు. పేదలకు వైద్యం అందించడంలో సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల తనిఖీ



నవతెలంగాణ - నారాయణపేట

మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయ బృందం సహకారంచాలని జిల్లా మైనారిటీ అధికారి ఎంఎ రషీద్ అన్నారు. నారాయణపేట పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర), మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల (బాలుర)ను నారాయణపేట జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎంఎ రషీద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎ రషీద్ పాఠశాల, కళాశాలలో తరగతులను వేర్వేరుగా పరిశీలించి విద్యకు సంబంధించి విద్యార్థుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పిందని, కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. వారికి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి పాఠశాల, కళాశాలలోని వంట గదులు, గోదాములను పరిశీలించి వార్డెన్‌కు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పాఠశాల, కళాశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ రెడ్డి, పాఠశాల, కళాశాల వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా గోపాల్ నాయక్



నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల నూతన విద్యాశాఖ అధికారిగా గోపాల్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఇంతకుముందు నారాయణపేట,మద్దూర్ మండలాల ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా పనిచేశారు. నర్వ మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్య పోయిన నెలలో పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఇక్కడకు ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా రావడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా ఎంఇఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు,మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానన్నారు. ప్రభుత్వ బడులలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానన్నారు.పాఠశాలల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉపాధ్యాయుల తో చర్చించి పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించి సమస్యలను లేకుండా చూస్తానన్నారు.మండల ప్రజలు,ప్రజా ప్రతినిదులు, ఉపాధ్యాయులు,సహకరించాలన్నారు.



పచ్చటి చెట్లు బావి తరాలకు భవిష్యత్తు

నవతెలంగాణ - మక్తల్

మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోనీ పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు బి సవిత ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్ మొయినుద్దీన్ లు వంద మొక్కలు పాఠశాల ఆవరణలో నాటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సవిత మాట్లాడుతూ... వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, తద్వారనే బావితారలకు మంచి భవిష్యత్ అందించగలమని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వారి ఇంటి, ముందు వారి పంట పొలాలలో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి చొప్పున మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని, పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు.ఈ వనమహోత్సవం కార్యక్రమంలో ఉపాధ్యాయులు విధుర్ కుమార్, రవీందర్ రెడ్డి, వరలక్ష్మి గ్రామస్తులు దత్తు, మౌలాలి, మహేష్, ఆదెప్ప, సుశీలమ్మ, తిరుపతమ్మ సరోజమ్మ,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



తంగడిగిలో ఉచిత దంత వైద్య శిబిరం

నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలోని తంగడిగి గ్రామంలో వీరాంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నవోదయ మెడికల్ డెంటల్ మహావిద్యాలయం రాయచూర్ ఆస్పత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత దంతా వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో యువకులు, వృద్ధులు, మహిళలు సుమారుగా 200 మందికి పైగా దంత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ సోమనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నవోదయ డెంటల్ ఆసుపత్రి డాక్టర్లు వినయ్,చెన్నారెడ్డి, భాగ్య పాటిల్, ప్రవళిక, సంతోష్, మౌజ్ రబ్బానీ, జాన్ వైద్యం అందించారు, ఈ సందర్భంగా గ్రామస్తులకు దంతా, షుగర్, బిపి, తదితర జనరల్ సమస్యల వ్యాధులను వైద్యుల బృందం పరిశీలించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. దంతాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాధిగ్రస్తులకు పలు సూచనలు చేశారు. దంతాలు సురక్షితంగా ఉంచుకోవడానికి, వ్యక్తిగత పరిశుభ్రత పై, రోగాలు దరిచేరకుండగా గ్రామస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు చేసిన సేవలను గుర్తించి గ్రామస్తులు వారిని శాలువా పూలమాలతో అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, యువకులు, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ పనితీరుపై సమీక్ష



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వైద్య సేవలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీ, యూహెచ్‌సీ, సివిల్ ఆసుపత్రుల్లో అవసంమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా. కే.సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆసుపత్రి సూపరింటిండెంట్ డా. రంజిత్ కుమార్, డి.ఈ.ఓ.అబ్దుల్ ఘని పాల్గొన్నారు.

ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలి :కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళ అభివృద్ధి తోనే దేశ పురోగతి సాధిస్తుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో నిర్వహించిన జిల్లా మహిళా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అంతకుముందు కలెక్టర్ కు మహిళా సమాఖ్య సభ్యులు పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. సమావేశంలో ముందుగా మహిళా సమాఖ్యకు సంబంధించిన పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశంలోని ఎజెండా అంశాలైన సమాఖ్య పనితీరు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి తదితర వాటి గురించి సమాఖ్య కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. సమాఖ్య తరపున చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి తోనే దేశం పురోగతి వైపు ప్రయాణిస్తుందని, మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందెలాగా నూతన టెక్నాలజీ తో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వారికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు.సంఘాల నెలవారి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, చర్చలు అర్థవంతంగా జరగాలని అన్నీ అంశాలను ప్రతి సభ్యురాలికి చెరవేయవలేనని ఆదేశించారు. మహిళ ఎంటర్ ప్రైజెస్ సంబంధించి మహిళలు ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తునారని లబ్దిదారుల నుంచి వివరాలను తెలుసుకొని వారిని సభ ముఖంగా అభినందించి మిగత వారికి మార్గదర్శకం కావలెనని సూచించారు. అదే విదంగా సిబ్బంది ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలకంటే ఎక్కువగా ప్రయత్నం చేసి మహిళలకు ఇతోదికంగా తోడ్పాటు అందించాలని ఆదేశించారు. మహిళా శక్తికి సంబంధించి అన్ని కార్యక్రమాలను కూడా సమగ్రమైన సమాచారాన్ని గ్రామీణ స్థాయి వరకు సమాచారం ఇచ్చి ఎంసిపి లు తయారు చేసుకొని పారదర్శకంగా అమలు జరిగేలా సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాలలో మహిళా శక్తి కాంటీన్ లను ఏర్పాటు చేశారని, ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సమాఖ్య సభ్యులకు సూచించారు. గ్రామాల వారిగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేసిన నిర్మాణ పనుల గురించి కలెక్టర్ మహిళా సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్త యూనిట్ల గురించి మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని సీసీలను కలెక్టర్ ఆదేశించారు. స్కూల్ పనులు కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చూసుకోవాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించాలని చెప్పారు. కమిటీ ద్వారా హైజినిక్, వాష్ పనులపై ఏం మెసేజ్ ఇచ్చారని తెలిపారు. క్యాంటీన్లు ఏ గ్రూపు వారు చేస్తారని అడిగారు. క్యాంటీన్ల నిర్వహణ ఇతర అంశాలపై హైదరాబాదులో శిక్షణ ఇస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మండల మహిళతో కలెక్టర్ మాట్లాడుతూ పచ్చళ్ళ వ్యాపారంలో ఎంత లాభం వచ్చిందని అడిగారు. దానికి మహిళా సమాధానం ఇస్తూ పచ్చళ్ళ వ్యాపారంతో తాను ఆర్థికంగా నిలదొక్కుకున్నానని తెలిపారు. దీంతో కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మీ సేవ సెంటర్ కావాలని మక్తల్ సమాఖ్య మహిళ కోరారు. రూ.262 కోట్ల సంవత్సరం టార్గెట్ కాగా కొన్నిచోట్ల ఎన్పీఏ ఉంది అన్నారు. బ్యాంకు లింకేజీ 21 శాతం ఉండట%శీ%పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ దానిని 50 శాతం వరకు పెంచాలన్నారు. ఫామ్ యూనిట్స్, క్యాటిల్ ఫీల్డ్, ఎంటర్ప్రైజెస్ తదితర అంశాలపై చర్చించారు.11 క్యాంటీన్ల ఏర్పాటుకు లోకల్ ఐడెంటిఫికేషన్ చేయాలన్నారు. ఆగస్టు15 వరకు టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎదురుగానే నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ పూర్తయితే కలెక్టరేట్ లో మహిళా శక్తి క్యాంటిన్ ను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, చక్కటి వంటలు చేసే మహిళా సభ్యులు మన కలెక్టరేట్ లో క్యాంటీన్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. గ్రూపు వారు స్కూల్ మానిటర్ తో పాటు బస్సులు, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కూడా ముందుకు రావాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, డిఆర్డిఓ రాజేశ్వరి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.అంజయ్య, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లాలోని అన్ని మండలాల మహిళ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో భూసేకరణ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

భూసేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్‌లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం 1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని, ప్రస్తుతం ఆ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. మిగతా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు.ప్రయదర్శిని జూరాల ప్రాజెక్టుకు సంబంధి ంచిన పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలం లోని అనుగొండ లో భూసేకరణ ఏంతవరకు పూర్తయిందని ? ఇప్పుడు అక్కడ జరుగుతున్న ప్లాంటింగ్ పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనుగొండ అనుబంధ గ్రామాలైన అంకెన్ పల్లి, ధాదన్ పల్లి భూసేకరణ కు సంబ%శీ%దించిన పనులు డిక్లరేషన్ ఆఫ్ నోటిఫికేషన్ (డీఎన్) దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పునరావాస గ్రామలలో ఇళ్ళు కట్టుకున్న వాళ్ళకే డబ్బులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణకు సంబంధించిన దస్త్రాలు(ఫైల్స్) అన్నింటినీ జాగ్రత్తగా భద్ర పర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించగా, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పందిస్తూ భూసేకరణ కార్యాలయం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండేదని, నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇక్కడికి మార్చడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ డీఎస్ఈ బాలరాజు, నారాయణ పేట, మక్తల్ ఈఈ లు బ్రహ్మానంద, సంజీవ ప్రసాద్ పాల్గొన్నారు.

ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు: షీ టీం

- విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగం తగ్గించుకోవాలి
- సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో పెద్ద చింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేదింపులు, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా షీటీం పోలీసులు బాలరాజు, సమీనాలు మాట్లాడుతూ.నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రత కొరకు షీ టీమ్స్ పని చేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ కాల్ సెంటర్ నెంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చని అని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ మహిళలలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు చెన్నయ్య, పాల్గొన్నారు

ఆరు రోజులుగా రంగు మారిన నీళ్లే దిక్కు..



నవ తెలంగాణ - ఊట్కూర్

కుళాయిల ద్వారా ఆరు రోజులుగా రంగుమారిన (వండు) నీరే సరఫరా అవుతున్నా ఎవరూ పట్టించుకోవటం లేదని మండల పరిధిలోని అవుసలోనిపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుళాయిల ద్వారా రంగు మారిన నీళ్ల సరఫరా కావడంతో వాటిని తాగాలన్నా ,కనీసం వంటకు వాడుకున్నా రోగాల బారిన పడేలా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవుసలోనిపల్లి గ్రామంలో దాదాపు 500 కుటుంబాలు ఉంటాయి. గ్రామంలో 6 రోజుల నుండి కుళాయిల ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. నీటిని చూస్తేనే త్రాగడానికి జంకే పరిస్థితి నెలకొన్నదని దీంతో గ్రామంలో నీళ్ల త్రాగలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు మంచినీటి పైప్ లైక్ లీకేజీ కారణంగానే రంగు మారిన నీళు సరఫరా అవుతున్నాయా లేదా పైనుండి ఇలానే సరఫరా అవుతున్నాయా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత 6 రోజుల నుండి రంగు(వండు) మారిన నీ రే దిక్కుగా మారిపోయిందని ప్రజలు పేర్కొంటున్నారు 6 రోజుల నుండి రంగు మారిన నీరు సరఫరా అవుతున్న సరిగ్గా ఎవరు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇన్ని రోజులు ఎవరు పట్టించుకోవడం లేకపోవటంతో శనివారం గ్రామంలో జరిగిన గ్రామసభలో ప్రజలు సభ దృష్టికి తీసుకురావటం జరిగిందని గ్రామస్తుల పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు అభిప్రా వ్యక్తం చేస్తున్నారు

గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధురిక వివరణ

గతంలో కలర్ మారిన నీళ్ల వచ్చినట్లు సమాచారం ప్రస్తుతం రెండు మూడురోజుల నుండి కలర్ మారి మంచి నీళ్లు వస్తున్నాయని తమ దృష్టికి వచ్చిందని పైనుండే కలర్ మారిన నీరు సరఫరా అవుతున్నట్లు వాటర్ లైన్ మ్యాన్ చెప్పడం జరిగిందని మంచినీళ్లు విడి చే ఊట్కూర్ గ్రామానికి చెందిన సంబంధిత లైన్ మాన్ కి పిలిపించి గ్రామసభలో మాట్లాడడం జరిగిందన్నారు గ్రామంలో ఎలాంటి మంచినీటి పైప్ లైన్ లీకేజ్ లేదని పేర్కొన్నారు త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని ఆమె పేర్కొన్నారు

గ్రామ ప్రత్యేక అధికారి వివరణ

గ్రామంలో రంగు మారిన నీళ్ల సరఫరా అవుతున్న విషయం శనివారం జరిగిన గ్రామ సభలో తమ దృష్టికి వచ్చిందని గ్రామ ప్రత్యేక అధికారి నిర్మల తెలిపారు. పైనుండి రంగు మారిన నీళ్ల సరఫరా అవుతున్నాయని తెలిపారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శనివారము అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి 9వ వర్ధంతి నివాళులు అర్పించారు.నోబుల్ టాలెంట్ హై స్కూల్, పీస్ ఏంజెల్స్ హై స్కూల్ కరస్పాండెంటు కే .మల్లేష్, మాట్లా డుతూ అబ్దుల్ కలాం చేసిన సేవలు, జీవిత చరిత్ర విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీస్ ఏంజెల్స్ హై స్కూల్ డైరెక్టర్ కే.తిరుపతయ్య,ప్రిన్సిపాల్ రఘు జీవన్, శివప్రసాద్, భారతీయ స్కూల్, రిషి హై స్కూల్, ప్రతిభ హై స్కూల్,శ్రీ వాణి హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అబ్దుల్ కలాం 9వటి ఘనంగా నిర్వహించారు.

ఊట్కూర్ : మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల.ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవికి ముందు, డాక్టర్ అబ్దుల్ కలాం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో- ఏరోస్పేస్ ఇంజనీర్ గా పని చేశారన్నారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారన్నారు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%క్మీక్మీ% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక,రాజకీయ పాత్ర పోషించారన్నారు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచారని తెలిపారు.కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించడం జరిగిందన్నారు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోవటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కిషోర్ కుమార్, రమేష్ , గోపాల్ ,మనోహర్, హర్షద్,శ్వేత,సత్యపాల్, బస్నేష్, కిరణ్, నరేష్, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.



డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి : ఎంటిఓ



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంటిఓ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని,ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,వాహనాల మెకానిజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతి రోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయిం చుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసు కోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరి ంచారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాలా, చలో ఢిల్లీ



మాగనూర్ : తెలుగు రాష్ట్రాలలో ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే నెల 8,9,10 తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధ ర్నాకు తెలుగు రాష్ట్రాల నుండి మాల , మాల ఉప కులాలకు చెందిన కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు ప్రముఖులు మరియు ఇతర రాష్ట్రల నుండి సామాజిక కార్యకర్తలు హాజరవుతారని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ స్వార్థం కోసం దేశం మొత్తం దళితులను విభజించి పాలించాలని చూస్తోందన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకుండా అడ్డుకుంటామని దీన్ని దళితులందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 8న ఢిల్లీలో చేపట్టబోయే హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయగలరని చెన్నయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్ రావు, మాల మహానాడు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కావాలి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల మహేష్, నారాయణపేట మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ,మాజీ సర్పంచ్ నరసింహులు, బ్యాగరి నర్సిములు,సగరం రమేష్, మహేష్ రాఘవేందర్, శ్రీనివాసులు,నారాయణ,శివ, మారప్ప, అంజి, తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం | జూలై 28, 2024 | www.navatelangana.com

దోమల బారి నుండి ప్రజలను రక్షించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రం అయిన గద్వాల పట్టణంలో దోమల బెడద పెరిగిపోయిందని దోమల నుండి ప్రజల ప్రాణాలను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ కోరారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో దోమలు తీవ్రంగా పెరిగిపోయాయని పట్టణ ప్రజలు డెంగీ, మలేరియా లాంటి సీజనల్ జ్వరాల బారిన పడుతున్నారని అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ప్రాణాలను రక్షించాలని కోరారు.

29న రౌండ్ టేబుల్ సమావేశం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ ఇక్బాల్ పాషా ఒక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క హాజరై విజయవంతం చేయాలని కోరారు. గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీ జన సమితి కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక ,కార్మిక వ్యతిరేక, నిర్బంధ వ్యతిరేక అక్రమ చట్టాల రద్దుకోసం అశేష ప్రజారాశులు పెట్టుకున్న ఆశలపైచర్చించడానికి జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

45 పశువులకు వాక్సినేషన్



నవతెలంగాణ - గట్టు

సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐ వీడీపి కార్యక్రమంలో భాగంగా, ఎల్ టి ఐ మినీంద్రి ఫౌండేషన్ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు బోయిలగూడెం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 45 పశువులకు వాక్సినేషన్ వేశారు. అనంతరం అవసరమైన మందులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్లు పృథ్వీ రావు, కనకరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి భక్త వత్సలం, భవిష్య భారత్ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు రాజారాం, లైవ్లిహుడ్ ఆఫీసర్ హరి కృష్ణ, అడ్మిన్ అసిస్టెంట్ ముని స్వామి రైతులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

18వ వార్డులో ఉన్న నాలుగు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. దీనివల్ల రాత్రి సమయాల్లో విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు లైన్మెన్లు అక్కడికి వెళ్లలేని స్థితిలో ఉన్నాయి.వాటిలో విషపురుగులు కూడా ఉండి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది అదేవిధంగా మూగజీవులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మొలిచిన గడ్డి తినడానికి వెళ్లి ప్రమాద బారిన పడే అవకాశాలు కూడా ఉన్నాయి కావున ఇట్టి పిచ్చి మొక్కలను తొలగించి లైన్ మాన్ లు స్వేచ్ఛగా వెళ్లేటట్లుగా చేయాలని గద్వాల విద్యుత్ శాఖ అధికారులను 18వ వార్డు ప్రజలు మరియు మన వార్డు, మన శుభ్రత, మన ఆరోగ్యం టీం సభ్యులు కోరుతున్నారు.

తిప్పన్నకు ఘన నివాళి



నవతెలంగాణ - అయిజ

అయిజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన పచ్చర్ల తిప్పన్న అనారోగ్యంతో మరణించారని విషయం తెలుసుకున్న అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బింగ్గి దొడ్డి మాజీ ఎంపీటీసీ చిన్న రాములు మెడికొండ మాజీ సర్పంచ్ మెడికొండ వెంకటేష్,, మరియు తదితరులు ఉన్నారు.

సహకార సంఘాల పరిధిలో ఎరువుల పంపిణీ

- ప్రభుత్వ నిబంధన మేరకే ధరలు తో రైతులకు అప్పగింత

నవతెలంగాణ - ఉండవల్లి

వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకే ఎరువుల ధరలు అమ్ముతున్నట్లు కలుగొట్ల పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి తెలిపారు. శనివారం సొసైటీలో ఉన్న ఎరువులను ధరలను నిల్వ ఉన్న స్టాక్ వివరాలను తెలిపారు. డీఏపీ 1350 రూపాయలు 925 బస్తాలు. ఫ్యాక్టమ్ పాస్ 1160 రూపాయలు ఒక వెయ్యి 15 బస్తాలు.2828 01700254 బస్తాలు 20 20 0 131150 రూపాయలు 230 బస్తాలు యూరియా 26 రూపాయలు 360 బస్తాలు. సల్ఫేటు వేయి రూపాయలు 78 బస్తాలు 14 35 141700 రూపాయలు 54 బస్తాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ లో వచ్చి ఎరువుల ను కొనుగోలు చేయవచ్చని వాడు తెలిపారు. మనపాడు వ్యవసాయ సహకార సంఘం పరిధిలో కూడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రైతుల ఇబ్బందులు ఎదుర్కొనకుండా బయట అధిక ధరలకు కొనుగోలు చేసే నష్టపోవద్దని తెలిపారు.

ముమ్మరంగా జాతీయ రహదారి పనులు

నవ తెలంగాణ - ఉండవెల్లి

44వ జాతీయ రహదారి మీదుగా రోడ్డుపన్నులు ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం నాడు అల్లంపూర్ చౌరస్తా నుంచి జల్లాపురం స్టేజి వరకు పనులు పూర్తి చేశారు. రాకపోకలకు ఇబ్బందులు కలిగిన ఎన్ హెచ్ ఎ ఐ కథాట్టీ అధికారులు తగు జాగ్రత్త తీసుకు పోయినారు. రాకపోకలకు అంతరాయం లేకుండా పనులు కొనసాగుతుండగానే అది కారులో ముందస్తు ఆలోచనతో పనులు కొనసాగిస్తున్నారు.

సిఆర్ పి ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

మరికల్ : మండల కేంద్రంలో ని బాలుర ఉన్నత పాఠశాలకు పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి వచ్చిన సందర్భంగా సిఆర్పి శివ కుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలను విన్నవించడం జరిగింది.అలాగే ఈ మధ్యనే హర్షవర్ధన్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ప్రాతినిధ్యం వహిస్తూ వీరికి మాట ఇచ్చినాము కాబట్టి వీరిని రేగులరైస్ చేయాలని టీఓ అంతవరకూ ఎంటిఎస్ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారు కోరిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఐఎస్ ప్రవీణ్, సిఆర్పి లు శివకుమార్ అరుణ తదితరులు పాల్గొన్నారు..

బాబుకు సీఎం రేవంత్ రెడ్డి పేరు

- ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీ 7 వార్డుకు చెందిన సిల్వర్ రంగారెడ్డి మనువడికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డా.ఎస్.ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును బాబుకు నామకరణం చేసి దీవించారు.పిల్లోడి తండ్రి కిషోర్ కు కాంగ్రెస్ పార్టీ అంటే పంచప్రాణం. రేవంత్ రెడ్డి అన్నా ప్రత్యేకమైన అభిమానం. అందుకే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు సంపత్ కుమార్ చేతుల మీదుగా పెట్టుకోవడం ఎంతో సంతోషమన్నారు.

గ్రామీణ ఉపాధి హామీకి రూ. 5లక్షల కోట్లు కేటాయించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 5 లక్షల కోట్లు కేటాయించి ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు, శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కు బడ్జెట్ కు నిధులలో కోత పెడుతున్నారని దీనివల్ల కూలీలకు ఉపాధి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి దొరికిన కూలీలకు కనీస కూలీ వారి ఖాతాలలో జమ చేయడం లేదని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులకు కోత పెట్టడం అంటే సామాజిక న్యాయానికి పాతడరేయడమేనని విమర్శించారు గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఎక్కువగా భూమి లేదని ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో కొంత సాధికారత పొందుతున్న పేదలకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా కూలీలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు ఉపాధి కూలీలలో ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలే పనిచేస్తున్నాయని ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం పెరిగి అసమాన తులకు దారితీస్తుందని అన్నారు నిధులు కేటాయించకుండా కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా సంవత్సరాల తరబడి కూలీలకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు కూలీలకు పని ప్రదేశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి ఏడాదికి ప్రతికూలికి 200 రోజులు పని కల్పించి కూలీలకు కనీస వేతనం రోజుకు 600 ఇవ్వాలని ఉపాధి హామీ చేస్తున్న ప్రతికూలికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు పద్మ మేకల ఆంజనేయులు నాయకులు రేపల్లె దేవదాసు జి.రాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి వివిధ మండలాల కార్యకర్తలు రాజు రాఘవేంద్ర జయన్న భాష సిద్దప్ప నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతుల భరోసా

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చేరికపై బస్తీలో బజ్జీల బండి దగ్గర చర్చలే తప్ప అలాంటివేవీ లేవని
- త్వరలోనే మల్లమ్మ కుంట కు మోక్షం

మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్..

నవతెలంగాణ - అయిజ

అయిజ మండల కేంద్రంలో సింధనూర్ వద్ద ఆర్డీఎస్ కాలువ లిఫ్ట్ ని పైకెత్తి కాలువ నీటిని వదిలిన ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ మరియు అధికారులు కాంగ్రెస్ శ్రేణులు రైతులు.అల్లంపూర్ నియోజకవర్గ ప్రజల రైతుల అనేక అవస్థలు పడుతున్న సందర్భంలో ఎగువన భారీ వర్షాల కారణంగా తుంగభద్ర నుండి ఆర్డీఎస్ కి నీటి విడుదల చేశారు ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వ మెడలు వంచి రైతులు ప్రజలు సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమించి తుమ్మిళ్ల లిఫ్ట్ గాని ప్యాకేజీ వన్ టు సాధించుకున్నాం ఆనాడు నేను సాధించిన విజయంగా భావిస్తూ ప్రస్తుతం అకాల వర్షాల కారణంగా ఈ మిట్ట ప్రాంతంలో ఇంకా కూడా ఆర్డిఎస్ నీళ్లు ఉపయోగపడతాయని 87 వేల 500 ఎకరాల కు రావాల్సిన 15.9 టీఎంసీల నీళ్లు రావడానికి ఆనాడైనా ఈనాడైనా నీళ్లు రావడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని నేడు మరొకసారి నీళ్లు విడుదల చేసి నిరూపించామని నీళు విడుదల చేసిన సందర్భంగా నాకు చాలా సంతోషకరంగా ఉందని అన్నారు తుమ్మిళ్ల సాధించి ప్రజా పాలన రైతు పాలన రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి ఆ దేవుడు కూడా కరుంకరించి ఆశీర్వదించి మంచి వర్షాలు పడడం గతంలో ఆగస్టులో గేటు తెరిచేవారు కానీ ఈసారి ముందే తెరవడం అదృష్టం అని దీనికి ప్రధాన కారణం అధికారులు కూడా సకాలంలో సహకరించారని రైతులందరూ కూడా నీళ్లు విడుదల చేసిన శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సీజన్ అయిపోయేంతవరకు వీలైనంతవరకు అందిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చేసిన కుండా మంచి వ్యవసాయం చేసుకుని పాడిపంటలతో పిల్లాపాపలతో కలకాలం సుఖంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు నా సంతోషకరంగా ఉందని చెబుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం బడ్జెట్ విషయంలో పెద్ద ఎత్తున రైతులకు అనేక సంక్షేమ పథకాల కు కేటాయించి రైతులు పండుగ చేసే విధంగా కృషి చేశారని సీఎంతో చర్చించాం రాబోయే రోజులు తుమ్మిళ్ల కింద మల్లమ్మ కుంట రిజర్వాయర్ వీలైనంత త్వరలోనే శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు రైతులలో సంతోష వాతావరణం నెలకొంటున్న సందర్భంలో ఈ ప్రాంతంలో కుట్రపూరితంగా గెలుపొందిన టిఆర్ఎస్ నాయకులు నీళ్లు విడుదల చేయకుండా ఆపడానికి ప్రయత్నించారు రైతుల దగ్గర రాజకీయం చేయడం నీళ్లు ఆపి అధికారుల మీద ఒత్తిడి తేవడం ఈ ప్రభుత్వం నీళ్లు వదలరు అని కుట్రపూరిత రాజకీయాలు చేయాలని ఆలోచనలో ఉన్నారు అలాంటి దుర్మార్గ పనులకు కాకుండా కుళ్ళు కుతంత్రాలతో గెలుపొందిన మీరు ప్రజలకు సేవ చేసే విధంగా ప్రయత్నించండి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా ఇలాంటి ఆటంకాలు ఎన్ని సృష్టించిన తప్పకుండా ముందుకు పోతామని రైతులను సుభిక్షంగా చూసుకుంటాం అదేవి ధంగా చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుండి ఆర్డీఎస్ కు కలిపితే ఇంకా పెద్ద ఎత్తున రైతులకు ఉపయోగపడుతుందని ఉన్నతాధికారులతో చర్చించి దాన్ని కూడా అమలు చేసే విధంగా చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ,అలంపూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీలో చేరిక.గాలి వార్తలు బజ్జీలు బండి దగ్గర చెప్పే మాటలకు నా స్థాయిలో స్పందించేది కాదు సంపత్ కుమార్ అన్నారు వీరితో పాటు ఆర్డీఎస్ సంబధిత అధికారులు, నాయకులు ,కిసాన్ కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,గ్రామస్తులు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు రైతులు. పెద్ద యెత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు .

పాఠశాలలో బోనాల పండుగ





నవతెలంగాణ - అయిజ

ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో జరుపుకునే సంస్కృతి, సంప్రదాయాలకు, నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ.. ప్రతి ఏటా తెలంగాణలో ఈ పండుగను ఘనంగా పాఠశాల ప్రిన్సిపల్ యు మహేందర్... నిర్వహించారు. .ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మండల కేంద్రంలోని అక్షర ఉన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ యు. మహేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం, విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పిం చారు.



కార్యక్రమ ంలో హెచ్ఎం.వెంకటేష్,ఉపాధ్యాయులు వర్మ,మాధవి, పీఈటీ,నరేష్ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గట్టు : గట్టు మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో ప్రాథమిక కోన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు అశోక్, పరుశురాముడు ఎం వి ఎఫ్ ఫౌండేషన్ వాలంటీర్ దానయ్య విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

మఖ్తల్ :పట్టణంలోని భారతీ విద్యా నికేతన్ పాఠశాలలో ఆషాఢమాస బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో సుందరంగా అలంకరించుకుని, బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగిరెడ్డి, చైర్మన్ కిరణ్, ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రావు, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్, లీడ్ కో ఆర్డినేటర్ బి.శ్వేతారెడ్డి, అధ్యాపక బృందం,గాసం మమత,మంజుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్

నారాయణపేట : ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మెనిపెస్టోలో పేర్కొన్న హామీలను, ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతు జూలై 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తెలంగాణ ఆశా యూనియన్ పిలుపునిచ్చిందని ఆ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు బాలమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలోని పిపి యూనిట్ లో చలో హైదరాబాద్ వెళుతున్నట్లు సూపర్వైజర్ తభితరాణికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశా నాయకులు పార్వతి, రేణుక, రషీద, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఏకో క్లబ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన చిన్నారులు

నవతెలంగాణ - మాగనూరు

శిక్షా సప్తహ కార్యక్రమంలో భాగంగా ఏకో క్లబ్ కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని శనివారం రోజు మగనూర్ మండలంలోని నేరడగం గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పండ్ల,పూల మొక్కలు నాటి వాటి సం ం ` క్షణను చూసుకొని నాటిన మొక్కను రక్షించాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిం చడం జరిగింది.ప్రతి విద్యార్థికి మొక్కల సంరక్షణ గురించి వివరించి వారికి బాధ్యతలు అప్పగించడంతో నాటిన ప్రతి మొక్కను బ్రతికించే విధంగా విద్యా ర్థులు చర్యలు చేపట్టాలని విద్యార్థులకు సూచించడం జరిగింది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిపి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థుల చేత చెట్ల యొక్క లాభాలకు సంబంధించినటువంటి యాక్టివిటీస్ చేయిం చడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా లక్ష్మి, ఉపాధ్యా యులు పావని, శ్రీవిద్య తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొ న్నారు.



వర్షం పడితే రోడ్డు చిత్తడే



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని పిడంపల్లి గ్రామ రోడ్డు వర్షం పడితే చిత్తడిగా మారుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి కి రోడ్డు విషయం గ్రామస్తులు చాలాసార్లు విన్నవించిన పెడచెవిన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలలకే రోడ్డు బాగు చేస్తానని వాగ్దానం చేశారని, గెలిచి కూడా ఏడు నెలలు దాటిందని ఇదివరకు రోడ్డు బాగు చేయలేదని గ్రామస్తులు తెలుపుచున్నారు. వర్షం పడితే పిడంపల్లి గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని పిల్లలకు, వృద్ధులకు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. గ్రామం నుండి మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు బురదమయంగా ఉందని కాలు పెడితే ఎటు వెళ్తుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులు చేయించాలని గ్రామస్తులు కోరుచున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి..

-మాలమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు శంకర్.



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపడడం కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ లో మొదటి నుంచి ఉండి ఎన్ని కష్టాలు వచ్చిన కార్యకర్తలను పార్టీని బలోపేతంలో కృషి చేసినవారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చ పోతు శంకర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ కోసం అహర్నిశలు అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలపాటు తనపై కార్య కర్తలపై ఎన్ని దాడులు చేసిన విశ్వాసంతో తనను తన కార్యకర్తలను అహర్నిశలు కాపాడుకుంటూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ పనిచేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏ స్వలాభాన్ని ఆశించకుండా నీతి నిజాయితీగా, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండదండగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర వహించాడని, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నాయకుడు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు అండగా ఉంటూ పాదయాత్ర దిగ్విజయం చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడని, నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషి చేసిన వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ గౌరవంగా మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బతికించి అండగా నిలిచిన ఏకైక వ్యక్తి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అని ఆయన అన్నారు. ఇన్ని అర్హతలు ఉన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని ఆయన కోరారు. అదేవిధంగా వచ్చే ఆగస్టు నెలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాలమహానాడు సంఘం తరఫున ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో మహానాడు కార్యకర్తలు నాయకులు సంఘటితమై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మారేడు యాదగిరి, సలహాదారు టి లక్ష్మణస్వామి,కార్యదర్శి జట్టి కురుమయ్య, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు బండి సుబ్బయ్య అలాగే కార్యవర్గ సభ్యులు జట్టి భగవంతు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించుకోవాలి

ఊట్కూర్ : ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాలని ఉపాధ్యాయుల బృందం అన్నారు. శనివారం శిక్షా-సప్తహ్ ఏకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ లో భాగంగా మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు.మనం నివసించే భూమిపట్ల అనుబంధం ఏర్పడుటకు,అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానికి ప్లే కార్డు తగిలించి,పేరురాసి అమ్మ మొక్కతో ఫొటో దిగారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయుల బృందం శ్రీనివాస్ కాంబ్లే, వెంకటప్ప, హిదాయాతుల్ల ,శ్రీనివాస రావు, సుజాత, ఆంజనేయులు, శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

